వలంటీర్లే సంక్షేమ వారధులు

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- వలంటీర్లకు ఘన సత్కారం



పొందూరు: వలంటీర్లను సన్మానిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉంటున్నారని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఉత్తమ సేవలు అందించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో ఖ్యాతి తీసుకువచ్చారని స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న సైన్యం మీరేనని అన్నారు. పొందూరు జేవీఆర్ కల్యాణ మండపంలో వలంటీర్లను స్పీకర్ ఘనంగా సన్మానించారు. సారవకోట మండల పరిషత్ సమావేశ మందిరంలో, జలుమూరు కొండపోలవలస వద్ద ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో వలంటీర్లను నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సత్కరించారు. పాతపట్నం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న బీసీ కమ్యూనిటీ హాల్‌లో, మెళియాపుట్టి మండల కేంద్రంలోని ఓ కల్యాణ మండపంలో, ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలో, హిరమండలం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో వలంటీర్లను పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



హిరమండలం: వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సారవకోట: వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



జలుమూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



మెళియాపుట్టి: గ్రామ వలంటీర్లకు పురస్కారాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం: సమావేశానికి హాజరైన వలంటీర్లు

క్లుప్తంగా

ఘనంగా రంగనాథస్వామి కల్యాణం



స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

సరుబుజ్జిలి: భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పురుషోత్తపురం రంగనాథస్వామివారి తిరుక్కల్యాణ మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి తిరువీధి చేపట్టారు. మధ్యాహ్నం అన్నప్రసాదవితరణ చేశారు. భక్తులు స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శ్రీరామపాదుకల ఊరేగింపు



శ్రీరామపాదుకలను ఊరేగిస్తున్న భక్తులు

సరుబుజ్జిలి: మండలంలోని బురిడివలస కాలనీ శ్రీరామమందిరంలో శ్రీరామపాదుకలను మంగళవారం ప్రతిష్ఠించారు. ఆలయ అర్చకులు తిరుపతి సూర్యారావు ఆధ్వర్యంలో స్వామివారి పాదుకలను ఊరేగించి అనంతరం పూజలు నిర్వహించారు. రొట్టవలస శ్రీరామానందాశ్రమం వ్యవస్థాపకుడు తొత్తడి వెంకటరమణస్వామి, రామభక్తులు పాల్గొన్నారు.

'లిప్' అమలు తీరు పరిశీలన



మోడల్ స్కూల్ ప్రగతి నివేదికను పరిశీలిస్తున్న బృంద సభ్యులు

పోలాకి: ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్‌లో లిప్(లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగాం) అమలు తీరును రాష్ట్ర స్థాయి బృందం సభ్యులు మంగళవారం పరిశీలించారు. 6, 7, 8 తరగతుల నిర్వహణ తీరు, బోధనలో ఉపాధ్యాయులు అమలుపరుస్తున్న మెలకువలు, పర్సనల్ అండ్ టీమ్‌వర్క్ యాక్టివిటీస్, బేస్‌లైన్, మిడ్‌లైన్ టెస్ట్‌ల నిర్వహణ, పాఠశాల ప్రగతి నివేదిక తదితర అంశాలను పరిశీలించారు. పరిశీలన బృందంలో ఎస్‌ఆర్‌జీలు ఎ.ప్రవీణ్ కుమార్, ఎస్.రమేష్‌చంద్ర, డైట్ అధ్యాపకులు జి.రవి, ఏఎంఓ లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ పి.ప్రవీణ ఉన్నారు.

'లిప్' రాష్ట్ర బృందం పర్యటన

నరసన్నపేట: వీఎన్‌పురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను 'లిప్' రాష్ట్ర స్థాయి బృందం ప్రతినిధి ఎన్‌టీ నాయుడు, తదితరులు పరిశీలించారు. విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలు పెంపొందించేందుకు అవసరమైన సూచనలు చేశారు. నరసన్నపేట ఎంఈఓ పేడాడ దాలినాయుడు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



జమ్ములో బీఎల్‌ఓల నుంచి వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్

నరసన్నపేట: రానున్న సార్వత్రిక ఎన్నికలకు మండలంలోని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నామని తహసీల్దార్ పి.కనకారావు అన్నారు. జమ్ము, తామారాపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. బీఎల్‌ఓలు, వీఆర్వోలతో మాట్లాడి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సౌకర్యాలపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, అవసరమైన ఫర్నిచర్, దివ్యాంగులు వచ్చేందుకు వీలుగా ర్యాంపులు ఉండాలని సూచించారు. వెలుతురు సక్రమంగా ఉండాలన్నారు. ఏదైనా సౌకర్యం లేకపోతే వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వీఆర్వోలు వెంకటేశ్వరరావు, శ్రీను ఉన్నారు.

నేడు స్పీకర్ పర్యటన

బూర్జ: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆమదాలవలసలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ తమ్మినేని సీతారాం ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. 16 గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 240 మంది వలంటీర్లను సత్కరిస్తారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

స్టడీ మెటీరియల్ వితరణ



హెచ్‌ఎంకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న శ్రీనివాసరావు

పాతపట్నం: స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలోని ఇంటర్మీడియెట్ బైపీసీ విద్యార్థులకు నీట్, ఎంసెట్ స్టడీ మెటీరియల్‌ను తెంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు దండుగుల శ్రీనివాసరావు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కె.వి.రత్నకుమారి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య సేవలపై ఆరా



చిన్నారులకు అందుతున్న సేవలను పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ రాజ్యలక్ష్మి

కొత్తూరు: ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ హెల్త్ సర్వీస్ అధికారి జి.వి.రాజ్యలక్ష్మి తెలిపారు. కొత్తూరు సీహెచ్‌సీని మంగళవారం తనిఖీ చేశారు. గుండెనొప్పితో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన వారికి స్టెమీ ప్రోగ్రాం కింద సుమారు రూ.60 వేల విలువ చేసిన మందులు వేయడం జరుగుతుందన్నారు. మందులు వేసిన తరువాత తదుపరి వైద్యం కోసం గుండె సంబంధిత వ్యాధులు చూసే వైద్యుల వద్దకు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్యం సేవలను అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లల వార్డును పరిశీలించారు. అప్పుడే పుట్టిన ఇద్దరు శిశువులతోపాటు బాలింతల ఆరోగ్యాన్ని పరీక్షించారు. రూ.10 కోట్లతో నిర్మిస్తున్న అదనపు భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఏడీ శేషగిరిరావు, అనీల్ కుమార్, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

తహసీల్దార్ కుటుంబానికి పరామర్శ



తహసీల్దార్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన, ఎమ్మెల్యే కృష్ణదాస్

నరసన్నపేట: విశాఖలో హత్యకు గురైన తహసీల్దార్ రమణయ్య కుటుంబాన్ని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు మంగళవారం పరామర్శించారు. ఉర్లాంలో తండ్రి రమణయ్య వద్ద ఉంటున్న తహసీల్దార్ భార్య అనూష, పిల్లలను మంత్రి పలకరించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీనిచ్చారు. ఇప్పటికే రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెక్కు అందించినట్లు గుర్తు చేశారు. డీసీజ్ కోటాలో వెంటనే భార్యకు ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. డీసీఎంఎస్ అధ్యక్షుడు కృష్ణారావు, ఎంపీపీ ఆరంగి మురళి, మాజీ జెడ్పీటీసీ చింతు రామారావు, ఉర్లాం సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి, నాయకులు సురంగి నర్సింగరావు, లుకలాపు రవి, బార్ల వేణుగోపాలరావు, రాజాపు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం



సమావేశంలో పాల్గొన్న డ్వామా పీడీ చిట్టిరాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు

పొందూరు: ఉపాధి హామీ పనుల్లో అవినీతికి పాల్పడిన ఉపాధి సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ బీవీ చిట్టిరాజు స్పష్టం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ పనులకు సంబంధించి జరిగిన సోషల్ ఆడిట్‌లో మాట్లాడారు. మండలంలో ఉపాధి హామీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో రూ.8.80 కోట్లతో, భవన నిర్మాణాలకు సంబంధించి రూ.4.08 కోట్లతో పనులు జరిగాయన్నారు. వివిధ పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి పనుల్లో చోటుచేసుకున్న అవినీతిని సోషల్ ఆడిట్ డీఆర్పీలు లేవనెత్తారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ సతీష్‌బాబు, ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, ఎంపీడీఓ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఆలయ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

జలుమూరు: చిన్నదూగాం పరిధిలోని తిలారు జంక్షన్‌లో గల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవాలను గ్రామస్తులందరూ కలిసి నిర్వహించుకోవాలని టెక్కలి డీఎస్పీ కె.బాలచంద్రారెడ్డి అన్నారు. ఈ గ్రామంలో మంగళవారం రాత్రి డీఎస్పీ పర్యటించారు. స్థానిక పెద్దలు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. ఈ నెల 24 వరకు జరగనున్న ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ ప్రశాంతవాతావరణంలో అందరూ కలిసి నిర్వహించుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగితే అనుమతులు రద్దు చేస్తామన్నారు. సీఐ బూర ప్రసాదరావు, ఎస్ఐ మధుసూదనరావు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ఏకాదశి పూజలు

పోలాకి: మండలంలోని పలు ఆలయాల్లో భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాలిహుండాంలో జరిగే జాతర కార్యక్రమానికి వనితమండలం నుంచి కాలినడకన వెళ్లేవారికి స్థానికులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అన్నప్రసాదాలు పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

బూర్జ: మండలంలోని అన్ని గ్రామాల్లో భీష్మ ఏకాదశి సందర్భంగా పూజలు నిర్వహించారు. నీలాదేవిపురంలోని విష్ణుమూర్తి ఆలయం, బూర్జ శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాతపట్నం: మండల కేంద్రంలో ఉన్న మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఏకాదశి పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు. పాతపట్నంతోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పూజలు నిర్వహించారు.

పాలిటెక్నిక్ కళాశాలలో..

ఉచిత ఉపాధి కోర్సులు

ఆమదాలవలస రూరల్: దన్నానపేట సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత ఉపాధి కోర్సులకు శిక్షణ ఇస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎ.గోపి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 30 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు, 10 తరగతి, ఆపై విద్యార్హత గలవారు అర్హులన్నారు. అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. మూడు నెలలపాటు శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలలో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ 7569077449 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

దూరవిద్య కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

హిరమండలం: దూరవిద్యా కేంద్రం ద్వారా డిగ్రీ కోర్సులో చేరేందుకు దరఖాస్తుకు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రెడ్డి గోపాలరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య నాగార్జున వర్సిటీ దూరవిద్యా కేంద్రం తమ కళాశాలకు మంజూరైందన్నారు. బీఏ, బీకాం, ఎంఏ, ఎంకాం, బీఎల్ఐ ఎస్సీ, ఎంఎల్ఐ ఎస్సీ కోర్సులు ఉన్నాయన్నారు. ఈ కోర్సుల్లో చేరేవారు ఈ నెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకుని అడ్మిషన్ పొందాలన్నారు. పూర్తి వివరాలకు తమ కళాశాలలో సంప్రదించాలని కోరారు.

నివేదిక అందించండి

ఆమదాలవలస: పట్టణంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించారని ప్రతికల్లో వచ్చిన వార్తలను సుమోటాగా తీసుకున్నట్లు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై తక్షణమే నివేదిక అందించాలని జిల్లా విద్య, పోలీస్‌శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ నివేదికలో వెల్లడించిన అంశాల ఆధారంగా ఉపాధ్యాయుడు, యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని, స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ప్రభుత్వానికి సిఫార్స్ చేస్తామన్నారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి నివేదిక అందించాలని సూచించామన్నారు.

లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ఏసీ

జలుమూరు: చిన్నదూగాం పరిధిలోని తిలారు జంక్షన్‌లో గల లక్ష్మీనరసింహ స్వామిని భీష్మ ఏకాదశి సందర్భంగా దేవాదయశాఖ అసిస్టెంట్ కమిషనర్ బీఆర్‌వీవీ ప్రసాద్ పట్నాయక్ మంగళవారం దర్శించుకున్నారు. స్వామివారికి ఏకవార అభిషేకాలు, అర్చనలు చేశారు. స్వామివారి ఉత్సవాల నిర్వహణపై స్థానిక అధికారులతో మాట్లాడారు. ఈఓలు రాధాకృష్ణ, ప్రభాకరరావు ఉన్నారు. ఉత్సవాల నేపథ్యంలో స్వామివారి హుండీ ఆదాయం రూ.11,198 వచ్చినట్లు ఈఓ రాధాకృష్ణ తెలిపారు. ఇందులో టికెట్లు ద్వారా రూ9,490, తాత్కాలిక హుండీ ద్వారా రూ.1,708 వచ్చిందన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

సారవకోట: మండలంలోని చిన్నగుజువాడలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సారవకోట పీహెచ్‌సీ వైద్యులతోపాటు ప్రత్యేక వైద్యులు హాజరై 312 మందికి వైద్య పరీక్షలు చేపట్టారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

సరుబుజ్జిలి: సింధువాడ సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వైస్ ఎంపీపీ జి.వి.శివానందమూర్తి మంగళవారం ప్రారంభించారు. పలువురి రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ కామేశ్వరి, వైద్యాధికారి బమ్మిడి జ్యోతిర్మయి, సచివాలయం ఉద్యోగులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆమదాలవలస రూరల్: చీమలవలసలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, వైద్యులు ఎం.ప్రవంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.